రిటైల్ జ్యూవెలర్ ఇండియా అవార్డ్స్ 2025లో కీర్తిలాల్స్‌కి ప్రత్యేక అవార్డ్

విశాఖపట్నం, ఆగస్టు 8(ఆంధ్రప్రభ) : ప్రముఖ వజ్రాభరణాల సంస్థ కీర్తిలాల్స్ కి రిటైల్ జ్యూవెలర్ ఇండియా అవార్డ్స్ 2025 లో ప్రత్యేక అవార్డ్ లభించింది. ఈ మేరకు జరిగిన అవార్డుల ప్రధానోత్సవ కార్యక్రమంలో సంవత్సరపు సహజ వజ్ర చెవిపోగులు (నేచురల్ డైమండ్ ఇయర్ రింగ్స్ ఆఫ్ ది ఇయర్) అవార్డును అతిథులైన ప్రమోద్ మెహతా, పులికిట్ మెహతా చేతుల మీదుగా కీర్తిలాల్స్ బిజినెస్ స్ట్రాటజీ డైరెక్టర్ సూరజ్ శాంతకుమార్ అందుకున్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.... జ్యువలరీ రంగంలో ప్రతిష్టాత్మకంగా పేరుగాంచిన రిటైల్ జ్యువెలర్ ఇండియా అవార్డుల్లో 2025 లో సహజ డైమండ్ చెవిరింగుల విభాగంలో అవార్డు లభించడం ప్రత్యేక గుర్తింపుగా చెప్పారు. భారతదేశం ప్రధాన ఆభరణాల బ్రాండ్స్ గా కీర్తిలాల్స్ కి జరిగిన సత్కారమన్నారు. ఈ గుర్తింపు ఆభరణాల హస్తకళ, ఆవిష్కరణలలో రాణించడానికి బ్రాండ్ నిబద్ధతను హైలైట్ చేస్తుందన్నారు. కీర్తిలాల్స్ అభిరుచి, హస్తకళకు గుర్తింపు పొందడం ఈ అవార్డుతో తమ బృందం కృషి దూర దృష్టికి నిదర్శనమని, తమ కస్టమర్లు ఇష్టపడే, విశ్వసించే సున్నితమైన ఆభరణాలను సృష్టించడం కొనసాగించడానికి తాము పునరంకితమవుతామని చెప్పారు. ఈ రిటైల్ జ్యువెలర్

ఇండియా అవార్డుల కార్యక్రమంలో దేశంలోని పలు ప్రాంతాలకు చెందిన ఆభరణాల పరిశ్రమ నాయకులు, డిజైనర్లు, చేతివృత్తుల వారు పాల్గొన్నారు.

ఉక్కు కార్మిక సమస్యల పరిష్కారానికి ఇంటక్ నేతల విజ్ఞప్తి

ఉక్కునగరం, ఆగస్ట్ 8 (ఆంధ్రప్రభ): ఉక్కు సిజిఎం (వర్క్స్) మోహంతి ని ఉక్కు ఐఎన్‌టియుసి రథసారథి మంత్రి రాజశేఖర్ ఆధ్వర్యంలో ఇంటక్ కార్యవర్గ సభ్యులు మర్యాదపూర్వకంగా కలిసి కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను వివరించారు.

యాజమాన్యం ఇచ్చిన ప్రొడక్షన్ టార్గెట్స్ ను అధికారులు, కార్మికులు కష్టపడి ఒక రోజులో సుమారు 120 హీట్స్ పూర్తిస్థాయిలో కష్టపడి ప్రొడక్షన్ 6 మిలియన్ టన్స్ హాట్ మెటల్ ను తీస్తున్నారని, కావున వారి యొక్క కనీస అవసరాలు దృష్ట్యా ఆలోచించి ఒకటవ తేదీనే పూర్తి జీతాలు ఇవ్వాలని, అదేవిధంగా పెండింగ్ జీతాలు 330 శాతం కార్మికులకు చెల్లించాలని, హెచ్ ఆర్ ఏ ను పునరుద్దించాలని, టౌన్ షిప్ నందు నివసిస్తున్న క్వార్టర్స్ నాకు ఎలక్ట్రిసిటీ చార్జెస్ తగ్గించాలని కోరారు.

దీనికి ఆయన స్పందించి వీలైనంత త్వరలో కార్మికుల సమస్యలను పరిష్కారం చేస్తామని హామీ ఇచ్చారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉక్కు ఐ ఎన్ టియుసి అధ్యక్షులు పివి రమణ మూర్తి, వర్కింగ్ ప్రెసిడెంట్ కొమ్ము ప్రసాద్, ట్రెజరర్ ఎస్ ఏ నాయుడు, నడుపూరు వెంకన్న, సాహెలా,గోపాల రాజు, పాత్రుడు తదితర నాయకులు పాల్గొన్నారు.

నో రైస్... ఓన్లీ క్యాష్... అంటున్న డీలర్స్

భీమునిపట్నం, ఆగస్టు 8 (ఆంధ్రప్రభ): భీమిలి ప్రాంతంలో రేషన్ డీలర్లు నో రైస్ ఓన్లీ క్యాష్ అంటున్నారు. డీలర్స్ కార్డు హోల్డర్స్ క్యాష్ తీసుకుంటే వెంటనే డబ్బులు ఇచ్చి పంపిస్తున్నారు. రైస్ అడిగితే ఇచ్చేందుకు వంకలు చెబుతున్నారు. డీలర్ బాధలు పడలేక కార్డు హోల్డర్స్ క్యాష్ తీసుకొంటున్నారు. శుక్రవారం భీమిలి రేషన్ పంపిణీ డిప్యూటీ తహశీల్దార్ భీమిలి మండలంలో మజ్జివలస రేషన్ డిపో తనిఖీ చెయ్యగా పంపిణీ కానీ రైస్ బయటపడింది. డీలర్ రేషన్ కార్డు హోల్డర్స్‌కు క్యాష్ పంపిణీ చేసి రైస్ తరలించేందుకు ఉంచడం బయట పడింది. డీలర్‌ని సస్పెండ్ చేసి కేసు నమోదు చేశారు.భీమిలి మండలంలో డీలర్స్ రైస్ కేజికి 15 రూపాయలు చెల్లించి బయట మార్కెట్‌లో 30 రూపాయలకు విక్రయం చేస్తున్నారు. అదే రైస్ మిల్లర్ పాలిష్ పట్టి కేజి 60 రూపాయలకు విక్రయం చేస్తున్నారు.ప్రభుత్వం నగదు బదిలీ అమల చేస్తే బాగుంటుందని ప్రజలు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

విశాఖపట్నంలో కొత్త పంపిణీ కేంద్రాన్ని ప్రారంభించిన కోల్డ్‌స్టార్ లాజిస్టిక్స్

విశాఖపట్నం, ఆగస్టు 8(ఆంధ్రప్రభ) : భారతదేశంలో అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న ఉష్ణోగ్రత-నియంత్రిత సరఫరా గొలుసు పరిష్కారాల ప్రదాత అయిన కోల్డ్‌స్టార్ లాజిస్టిక్స్, విశాఖపట్నంలో (వైజాగ్) తన రెండవ అత్యాధునిక పంపిణీ కేంద్రాన్ని ప్రారంభించి ఆంధ్రప్రదేశ్‌లో తన కార్యకలాపాలను విస్తరించింది. కంపెనీ ఇప్పటికే వైజాగ్‌లోని సాణ్యతంలో 33,000 ప్లస్ చదరపు అడుగుల గిడ్డంగిని నిర్వహిస్తోంది. విశాఖపట్నం, ఆనందపురం మండలంలోని సాణ్యతంలో ఉన్న కోల్డ్‌స్టార్ 33,000కు పైగా చదరపు అడుగుల కేంద్రం, మెరైన్, ఫార్మాస్యూటికల్స్, ఎఫ్ఎంసీజీ వ్యాపారాలకు సేవలు అందిస్తుంది, దేశంలోని మిగిలిన ప్రాంతాలకు లాస్ట్-మైల్ డెలివరీని నిర్ధారిస్తుంది. ఈసందర్భంగా కోల్డ్‌స్టార్ లాజిస్టిక్స్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్, సమీర్ వర్మ మాట్లాడుతూ... భారతదేశపు అతిపెద్ద ఓడరేవుగా, వైజాగ్ ప్రతి సంవత్సరం టన్నుల కొద్దీ సరుకులను నిర్వహిస్తుందన్నారు. గత సంవత్సరాలుగా, ఈ తీరప్రాంత నగరం ఒక కీలకమైన సముద్రయాన, ఫార్మాస్యూటికల్ హబ్‌గా స్థిరపడిందన్నారు. తాజా సముద్రపు ఆహారం, ఎఫ్ఎంసీజీ కోసం నిజ-సమయ డెలివరీల డిమాండ్ పెరుగుతున్నందున, కోల్డ్‌స్టార్‌గా తాము ఇక్కడ తమ ఉనికిని విస్తరించడానికి, ఈ డైనమిక్ ల్యాండ్‌స్కేప్ లో భాగం కావడానికి చాలా ఉత్సాహంగా ఉన్నామన్నారు.

ఆధార్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్

Aadhar Housing Finance Ltd

కార్పొరేట్ కార్యాలయం: 802, నటరాజ్ బై రుస్తుంజీ, వెస్టన్ ఎక్స్‌ప్రెస్ హైవే, సర్ ఎం.వి.రోడ్, అంధేరీ ఈస్ట్, ముంబాయి - 400069, మహారాష్ట్ర.

విశాఖపట్నం శాఖ : డోర్ నెం. 45-75-6/1 మరియు 45-57-6/2, ప్లాట్ నెం. 22, 3వ అంతస్తు, శ్రీకృష్ణ ఆర్కేడ్, నర్సింహ నగర్, అక్కయ్య పాలెం, విశాఖపట్నం, ఆంధ్రప్రదేశ్, పిన్ కోడ్- 530024, జిల్లా- విశాఖపట్నం

డిమాండ్ నోటీసు

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 3 (1)తో చదవబడే సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎసెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 యొక్క సెక్షన్ 13 (2) క్రింద. సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎసెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (సదరు చట్టం) క్రింద దిగువ సంతకందారు ఆధార్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ (ఎహెచ్ఎఫ్ఎల్) యొక్క అధీకృత అధికారి అయినందున మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 3తో చదవబడే సదరు చట్టం యొక్క సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను ఉపయోగించుకుంటూ దిగువ తెలిపిన రుణగ్రహీత(ల) ("సదరు రుణగ్రహీత(లు)")కు అధీకృత అధికారి సదరు చట్టం యొక్క సెక్షన్ 13(2) క్రింద డిమాండ్ నోటీసులు జారీచేసి వారికి జారీ చేసిన సంబంధిత డిమాండ్ నోటీసు(లు) లో పేర్కొనబడిన మొత్తాలను, అవి దిగువ కూడా ఇవ్వబడినవి, తిరిగి చెల్లించవలసిందిగా కోరడమైనది. పై దానికి సంబంధించి సదరు రుణగ్రహీత(లు) లకు ఇందుమూలముగా మరోసారి తెలియజేయునది ఏమనగా సదరు రుణగ్రహీత(లు) ద్వారా వ్రాయబడిన ఏదేని ఇతర దస్తావేజులు / వ్రాతలతో చదవబడే రుణ ఒప్పందం క్రింద దిగువ పేర్కొనబడిన తేది (ల) నుండి చెల్లింపు మరియు/ లేదా పరిష్కారమయ్యే తేదీ(లు) వరకు చెల్లించవలసిన, సదరు డిమాండ్ నోటీసు (లు) లో వివరించిన విధంగా తదుపరి వడ్డీతోపాటు దిగువ పేర్కొనబడిన మొత్తాలను ఈ నోటీసు ప్రచురణ నుండి 60 రోజులలోపు, ఎహెచ్ఎఫ్ఎల్‌కు చెల్లించగలరు. రుణం యొక్క బాకీ తిరిగి చెల్లించుటకొరకు హామీగా వరుసగా సదరు రుణగ్రహీత(లు) ద్వారా ఎహెచ్ఎఫ్ఎల్ కు దిగువ ఆస్తులు తనఖా ఉంచబడినవి.

క్ర. సం.	రుణగ్రహీత(ల)/ సహరుణగ్రహీత/ గ్యారంటారు (ల) యొక్క పేరు	డిమాండు నోటీసు తేదీ & మొత్తం	స్థిరాస్తి యొక్క వివరం
1.	(లోన్ కోడ్: : 19400002603 విశాఖపట్నం శాఖ) సత్యనారాయణ ఏనుగుపల్లి (రుణగ్రహీత) క్రాంతి కుమారి ఏనుగుపల్లి (సహ-రుణగ్రహీత)	10-07-2025 ₹ 6,41,096.00	దిగువ ఆస్తి యావత్తు : రాజకోడూరు గ్రామ పంచాయతీ మరియు గ్రామం, రాంబిల్లి మండలం, ఎలమంచిలి సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయం, విశాఖపట్నం జిల్లా వద్ద గల 5 సంవత్సరాల వయస్సు గల భవనం, డోర్ నెం.1-10ఎ, అసెస్‌మెంట్ నెం.27, ఆర్‌సిసి భవనం 610చ.అ.లతో పాటు గ్రామకంఠం సర్వే నెం.307/4లో స్థల విస్తీర్ణం 198.55 చ.గ.లు లేదా 166.78చ.మీ.లు ఆస్తి సరిహద్దులు : తూర్పు :రవడ చిన్నారి యొక్క ఆర్‌సిసి ఇల్లు, పడమర : అనంతరావు అప్పాయమ్మనకు చెందిన ఆస్తి, ఉత్తరం : సిమెంటు రోడ్డు, దక్షిణం : పాలబాబుజీ యొక్క భూమి.
2.	(లోన్ కోడ్: : 19410000376 విశాఖపట్నం శాఖ) మహాలక్ష్మి ఏడిద (రుణగ్రహీత) ఏడిద గంగరాజు (సహ-రుణగ్రహీత)	10-07-2025 ₹ 11,08,144.00	దిగువ ఆస్తి యావత్తు : ఆర్‌సిసి ఇంటి గ్రౌండ్‌ఫ్లోర్ 1,010 చ.అ.లు, మొదటి అంతస్తు, 1,010చ.అ.లు, అసెస్‌మెంట్ నెం.32, గ్రామకంఠం సర్వే నెం.10కలిగి దుప్పూరు గ్రామం, అచ్యుతాపురం మండలం, ఎలమంచిలి ఎస్ఆర్ఓ, అనకాపల్లి జిల్లా వద్దగల స్థల విస్తీర్ణం 212.333చ.గ.లు లేదా 178చ.మీ.లు ఆస్తి సరిహద్దులు : తూర్పు : పాకలపాటి అప్పారావు యొక్క ఇల్లు, పడమర:వడిసాల మురళీ యొక్క స్థలం, ఉత్తరం : ఏడిద మహాలక్ష్మి యొక్క ఇల్లు మరియు ఆ తరువాత 12 అడుగుల వెడల్పు ఉమ్మడి దారి, దక్షిణం : పంచాయతీ కాలువ.

ఒకవేళ **సదరు రుణగ్రహీతలు** పైన పేర్కొనబడిన విధంగా ఎహెచ్ఎఫ్ఎల్‌కు చెల్లించడంలో విఫలమైతే, వ్యయాలు మరియు పరిణామాలకు సదరు రుణగ్రహీతల పూర్తి రిస్కుతో చట్టం యొక్క సెక్షన్ 13 (4) మరియు వర్తించే రూల్స్ క్రింద పై హామీగల ఆస్తులపై ఎహెచ్ఎఫ్ఎల్ వారు చర్య తీసుకొనగలరు. ఎహెచ్ఎఫ్ఎల్ యొక్క ముందస్తు వ్రాతపూర్వక అనుమతి లేకుండా అమ్మకం, లీజు లేదా ఇతరత్రా పద్ధతుల ద్వారా పైన పేర్కొనబడిన ఆస్తులు బదలాయించుటకు చట్టం క్రింద సదరు రుణగ్రహీతలు నిషేధించబడినారు. సదరు చట్టం యొక్క నిబంధనలు లేదా రూల్స్‌ను ఉల్లంఘించే లేదా ఉల్లంఘించుటకు ప్రయత్నించే ఎవరేని వ్యక్తి చట్టం క్రింద ఏర్పాటు చేయబడిన విధంగా జైలు శిక్ష మరియు / లేదా అపరాధ రుసుము విధింపబడుట కొరకు బాధ్యుడవుతాడు.

ప్రదేశం : విశాఖపట్నం
తేది : 09-08-2025

సం/- అధీకృత అధికారి
ఆధార్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్

ARRIVAL NOTICE

M.V. SWARAJ DWEEP

Expected arrival at Vizag port : 12TH Aug. 2025
Expected sailing date : 14TH Aug. 2025
Tickets will be sold from 08TH Aug. 2025 to 13TH Aug. 2025.
Timings: From 0900hrs. to 1700hrs.

EMBARKATION NOTICE
M.V. SWARAJ DWEEP

M.V. SWARAJ DWEEP is expected to sail for Port Blair from Vizag on 14.08.2025

Embarkation of passengers on 14.08.2025 will be as follows :-

BUNK/CABIN CLASS: From **1400**hrs. to **1600**hrs.

Kindly note, passengers found without valid tickets are liable for heavy penality/fine. Also kindly note, suitable reward will be considered if any one brings to our/C.I.S.F. on duty immediate attention of any person indulging in mal-practice/black-marketing of tickets.

Tickets will be issued at below mentioned address during office hours.

Andaman Nicobar Bhavan, Narasimha Nagar, near Rythu Bazar, Akkayyapalem, Visakhapatnam-530024
Cable:SHIPINDIA Phone : 0891-2565597, 2565584

ఎస్ఎస్ఎఫ్ లిమిటెడ్

సిఐఎన్: ఎల్05001ఎపి1968పిఎల్‌సి094913
నమోదిత కార్యాలయం : ఓపెల్స్ ది ఐకానిక్, డి నెం: 9-29-7/2, ఫ్లాట్ నెం.102, బాలాజీ నగర్, సిరిపురం, విశాఖపట్నం, ఆంధ్రప్రదేశ్-530003 ఇండియా.
ఫోన్ : 0891-2564450,ఇ-మెయిల్: ssflimited@yahoo.co.in
వెబ్‌సైట్: www.ssflimited.com

57వ వార్షిక సర్వసభ్య సమావేశం యొక్క ప్రకటన

సర్క్యులర్ నెం.14/2020, తేది: ఏప్రిల్ 8, 2020, సర్క్యులర్ నెం.17/2020, తేది: ఏప్రిల్ 13, 2020, సర్క్యులర్ నెం.20/2020, తేది: మే 05, 2020, జనరల్ సర్క్యులర్ నెం.02/2021, తేది: 13.01.2021 జనరల్ సర్క్యులర్ నెం.2 మరియు నెం.3/ తేది : 05.05.2022, జనరల్ సర్క్యులర్ నెం.10/2022, తేది :28.12.2022, జనరల్ సర్క్యులర్ నెం.09/2023, తేది : 25.09.2023 మరియు జనరల్ సర్క్యులర్ నెం.09/2024, తేది : 19.09.2024, సెబీ సర్క్యులర్ తేది : 12.05.2020 మరియు సెబీ సర్క్యులర్ ఎస్ఇబిఐ/ హెచ్ఓ/సిఎఫ్‌డి/సిఎండి2/సిఐఆర్/పి/2021/11 తేది: 15-01-2021, ఎస్ఇబిఐ/ హెచ్ఓ/ సిఎఫ్‌డి/సిఎండి2/సిఐఆర్/పి/2022/62 తేది: 13-05-2022 మరియు ఎస్ఇబిఐ/హెచ్ఓ/ సిఎఫ్‌డి/సిఓడి2/పి/సిఐఆర్/2023/4, తేది: 05-01-2023, మరియు ఎస్ఇబిఐ/హెచ్ఓ/ సిఎఫ్‌డి/సిఎఫ్‌డి-పిఓడి-2/పి/సిఐఆర్/2023/167 తేది: 07-10-2023, మరియు ఎస్ఇబిఐ/ హెచ్ఓ/సిఎఫ్‌డి/సిఎఫ్‌డి-పిఓడి-2/పి/సిఐఆర్/2024/133 తేది: 03-10-2024 ప్రకారం **కార్పొరేట్ వ్యవహారాల మంత్రిత్వ శాఖ** (ఎంసిఎ) వారిచే జారీ చేయబడిన సర్క్యులర్లతో చదువుకొనే అందులో చేయబడిన నియమావళి మరియు కంపెనీల చట్టం 2013 యొక్క వర్తించే నిబంధనలు అనుసరించి వీడియో కాన్ఫరెన్సింగ్ (విసి)/ఇతర ఆడియో విజువల్ పద్ధతులు (ఓఎవిఎం) విసి/ఓఎవిఎం ద్వారా **9వ రోజు సెప్టెంబరు, 2025న సా.04.30 గం.లకు** కంపెనీ యొక్క 57వ వార్షిక సర్వసభ్య సమావేశం (ఎజిఎం) జరుగునని ఇందుమూలముగా తెలియజేయడమైనది.

పై సర్క్యులర్లను అనుసరించి వార్షిక నివేదిక 2024-25 **లింక్‌తో** పాటు ఎజిఎం నోటీసు కంపెనీ /ఆర్‌టిఎ / డిపాజిటరీలతో ఇ-మెయిల్ ఐడిలు నమోదు కాబడిన సభ్యులందరికీ ఇ-మెయిల్ ద్వారా 08 ఆగస్టు 2025న పంపబడినవి. వార్షిక నివేదికతోపాటు నోటీసు కంపెనీ యొక్క వెబ్‌సైట్ అనగా http://www.ssflimited.com/investor-relations/annual-reports/ మరియు కంపెనీ ఈక్విటీ వాటాలు లిస్ట్ అవుతున్న మెట్రోపాలిటన్ స్టాక్ ఎక్స్ఛేంజ్ వెబ్‌సైట్ అనగా https://www.msei.in/ పై కూడా అందుబాటులో కలవు.

కంపెనీలు (యాజమాన్యం మరియు పరిపాలన) రూల్స్ 2014 తో చదువుకొనే కంపెనీల చట్టం 2013 యొక్క సెక్షన్ 108 యొక్క నిబంధనలు మరియు సెబీ (ఎల్‌ఓడిఆర్) రెగ్యులేషన్స్ 2015 యొక్క రెగ్యులేషన్ 44 అనుసరించి సిడిఎస్ఎల్ ద్వారా 57వ ఎజిఎం నోటీసులో తెలిపిన విధంగా వ్యాపార అంశాలు నిర్వర్తించుట కొరకు ఎలక్ట్రానిక్ విధానంలో వారి ఓటు వేయుటకు తన సభ్యులకు ఇ-ఓటింగ్ సదుపాయాన్ని కంపెనీ కల్పించినది.

వార్షిక నివేదికతోపాటు నోటీసు కంపెనీ యొక్క రిజిస్ట్రార్ మరియు వాటా బదిలీ ఏజెంట్ (ఆర్‌టిఎ) వారితో అందుబాటులోగల ఇ-మెయిల్ చిరునామాలు కలిగిన వాటాదారులందరికీ ఎలక్ట్రానిక్ విధానంలో పంపబడినవి.

చట్టమునసరించి వివరాలు దిగువ ఇవ్వబడినవి:

ఎ) రిమోట్ ఇ-ఓటింగ్ ప్రారంభం **06.09.2025న ఉ.9.00 గం.లకు మరియు 08.09.2025న సా.5.00 గం.లకు** ముగుస్తుంది. రిమోట్ ఇ-ఓటింగ్ సదరు తేదీ మరియు సమయం తరువాత అనుమతించబడదు.

బి) **కటాఫ్ తేదీ అనగా 02.09.2025** నాటికి సభ్యుల రిజిస్టర్ / లబ్ధిదారు యజమానుల పేర్లుగల ఏ వ్యక్తి అయినా రిమోట్ ఇ-ఓటింగ్ కొరకు సదుపాయాన్ని అదే విధంగా ఎజిఎం వద్ద ఓటింగ్ హక్కును వినియోగించుకొనగలరు.

సి) ఎజిఎం నోటీసు పంపిన తరువాత అయితే కటాఫ్ తేదీన లేదా అంతకన్నా ముందు కంపెనీ సభ్యులైన ఏ వ్యక్తి అయినా అతని / ఆమె ఫోలియో నెం. / డిపి ఐడి మరియు క్లయింట్ ఐడి పేర్కొంటూ at_btschennai@gmail.com అభ్యర్థన పంపుట ద్వారా లాగిన్ యోగ్యతలను పొందగలరు. ఇ-ఓటింగ్‌కు సంబంధించి ఏవేని విచారణలు లేదా సమస్యల విషయంలో తరచుగా అడుగు ప్రశ్నలు ("ఎఫ్ఎక్యూలు") మరియు హెల్ప్ సెక్షన్ క్రింద www.evotingindia.com వద్ద అందుబాటులోగల ఇ-ఓటింగ్ మాన్యువల్ మీరు పరిశీలించగలరు లేదా helpdesk.evoting@cdslindia.com నకు ఇ-మెయిల్ పంపగలరు.

డి) రిమోట్ ఇ-ఓటింగ్ ద్వారా వారి ఓటు వేయుట లేదా ఎజిఎం జరుగు సమయంలో ఇ-ఓటింగ్ విధానం ద్వారా ఓటు వేయుటకు ప్రక్రియ కొరకు ఎజిఎం నోటీసు పరిశీలించవలసిందిగా సభ్యులను కోరడమైనది.

ఇ) రిమోట్ ఇ-ఓటింగ్ ద్వారా ఓటు హక్కును అతను / ఆమె వినియోగించుకున్న తరువాత కూడా విసి ద్వారా ఎజిఎం లో సభ్యులు పాల్గొనవచ్చును. అయితే ఎజిఎం వద్ద మరొకసారి ఓటు వేయుటకు అనుమతించబడరు.

ఎఫ్) ఎజిఎం జరుగు సమయంలో వారి అభిప్రాయాలు వ్యక్తపరచదలచిన లేదా ప్రశ్నించదలచిన సభ్యులు వారి పేరు, డిపి ఐడి మరియు క్లయింట్ ఐడి / ఫోలియో నెం., పాన్, మొబైల్ నెం. మరియు వాటాలను (ssflimited@yahoo.co.in) వద్ద పేర్కొంటూ వారి నమోదిత ఇ-మెయిల్ చిరునామాల నుండి **సమావేశానికి కనీసం 72 గంటల ముందు** వారి అభ్యర్థన పంపుట ద్వారా ఉపన్యాసకులుగా తమంతటతాము నమోదు కాబడవలెను. ఉపన్యాసకులుగా తమంతటతాము నమోదు కాబడిన వారు మాత్రమే ఎజిఎం జరుగు సమయంలో వారి అభిప్రాయాలు వ్యక్తపరచుట / ప్రశ్నించుటకు అనుమతించబడతారు. ఎజిఎం కొరకు అందుబాటులోగల సమయంపై ఆధారపడి ఉపన్యాసకుల యొక్క సంఖ్యను పరిమితం చేయు హక్కు కంపెనీ కలిగి ఉన్నది.

బోర్డు ఉత్తర్వు మేరకు
ఎస్ఎస్ఎఫ్ లిమిటెడ్ కొరకు
సం/- వి.పద్మనాభం
మేనేజింగ్ డైరెక్టర్

తేది : 08-08-2025
ప్రదేశం : విశాఖపట్నం